

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శనివారం 24 జనవరి 2026 పేజీలు 8


# వ్యవసాయం ఒక విజ్ఞానం

పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేది
జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారింది
రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

హుజూర్నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే నా లక్ష్యం
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రం గా మారింది
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**హుజూర్ నగర్ టౌన్ మేజర్ న్యూస్:** వ్యవసాయం ఒక విజ్ఞానమని" ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్ గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లిలోని శ్రీలక్ష్మీనరసింహస్వామిని సతీసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు.దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ని సందర్శించి లబ్ధిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. (మిగతావార్త 2వ పేజీలో)

## బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడమే ప్రధాన లక్ష్యం

చెరువుగట్టు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలన



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి లక్షలాది భక్తుల రాక నేపథ్యంలో భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. సుమారు 1000 మంది పోలీస్ సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, సీసీటీవీ కెమెరాలు, కమాండో కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర నిఘాను ఏర్పాటు చేశామని, దొంగతనాల నివారణకు ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ వినియోగాన్ని కూడా అందుబాటులోకి తెచ్చామని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్, ట్రాఫిక్ ప్లాన్లను అందుబాటులోకి తెచ్చామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని శాఖలు సమన్వయలతో సమావేశం ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, ఆలయ ఈవో సాల్వాది మోహన్ బాబు, డీఎస్పీ శివరామిరెడ్డి,సిఐ నాగరాజు, ఎస్సై పందిరి విష్ణుమూర్తి, ఆర్ ఐ తరుణ్, దేవాలయ సిబ్బంది,పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం



### యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమైనదని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. శుక్రవారం పోచంపల్లి మండలం జలల్ పూర్ లోని స్వామి రామానందతీర్థ ఇన్స్టిట్యూట్ లో కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లకి గ్రామ పంచాయతీ పాలన, విధులు, అభివృద్ధి కి సంబంధించిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లడుతూ గ్రామాలలో అన్ని రకాలుగా అభివృద్ధి జరగాలి అంటే సర్పంచ్ లు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు.సర్పంచ్ లు బాగా పని చేస్తేనే వారి గ్రామాలకు మంచి పేరు వస్తుందన్నారు. పంచాయతీ రాజ్ చట్టం లో సర్పంచ్ లకు పొందు పరిచిన అధికారాలు, విధులు తదితర అంశాల ను శిక్షణ లో భాగం గా క్షుణ్ణం గా అవగాహనచేసుకోవాలన్నారు. గ్రామాల్లో శానిటేషన్ నిర్వహణ, త్రాగునీటిఎద్దడి లేకుండా చూడడం లాంటి ప్రధాన అంశాల్లో సర్పంచ్ లు చుర ుకుగా పని చేయాలిసిన అవసరం ఉంటుందన్నారు.ప్రతీ గ్రామం శుభ్రం గా ఉంచాలన్నారు. పంచాయతీ రాజ్ చట్టం లోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు, ఆదర్శ గ్రామపంచాయతీ ల నిర్మాణం తదితర అంశాలపై సర్పంచ్?ల బాధ్యతలపై అవగాహన కల్పించడం జరిగిందని,పంచాయతీ రాజ్ చట్టం లోని ప్రతీ అంశాన్ని సర్పంచ్ లు అవగాహన కలిగి

## ఘనంగా గంధం ఊరేగింపు



### పాల్గొన్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రెండో రోజు జాన్ పహాడ్ ఉత్సవాల్లో లక్షమంది భక్తులు

**పాలకీడు, మేజర్ న్యూస్ః**

పాలకీడు మండలం జాన్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్సహాల్లో రెండోరోజు ఉర్సీషరీఫ్‌లో భాగంగా గంధమహోత్సవ కావడంతో దాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రలతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు రావడంతో దర్గా ప్రాంతమంతా జనసంద్రంతో హోరెత్తింది. దర్గా వక్ఫ్‌బోర్డు దర్గా ముజవర్లు కాంట్రక్టర్లు తెచ్చిన గంధాన్ని దర్గా సమీపంలోని చందన్ ఖాన్ లో పెట్టి వక్ఫ్‌బోర్డు నుంచి తెచ్చిన గంధాన్ని ముజావర్లు మత పెద్దలతో భారీ నీటిపారుదల శాఖ పౌర సరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ నరసింహ,స్థానిక తహసీల్దార్, స్థానిక పోలీస్ బృందం ఎంపీ డీఓ, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించరు. గంధాన్ని గుర్రంపై ఎక్కి పెట్టి జాన పహాడ్ దర్గా చూటుపక్కల గ్రామలైన జానపహాడ్ కల్మెట్ తండా చెర్వుతండాల్లో ఊరేగింపుగాతీసుకెళ్లారు చుట్టు పక్కల గ్రామాలకు వెళ్లిన గంధం బిందెలను తాకెందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రయత్తించారు ఈ గంధాన్ని తాకితే అష్టైశ్వర్యాలు కలిసివస్తాయని భూతప్రేత పిశాచాలు తొలిగి పోతాయన్ని భక్తుల నమ్మకం గ్రామాల్లో తిప్పుకొని వచ్చిన గంధన్ని ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి దర్గా లోని బాబా సమాధులపై ఎక్కించారు. (మిగతావార్త 2వ పేజీలో)

# వ్యవసాయం ఒక విజ్ఞానం: రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమని అన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. “వ్యవసాయం ఒక విజ్ఞానమని”, ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం వచ్చిం దని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు. గంగ ,యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభులక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగుచేయ డం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతుల కు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ ను అందజేశారు. అంతే కాక స్వయం సహాయక మహిళా సంఘా లకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరుల ను పెంపొందిం చేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. రాష్ట్ర నీటిపా రుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తు న్నామని,దేశంలో ఎక్కడా లేనివిధంగా 85% మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. మట్టపల్లి అభివృద్ధికి తనవంతు శాయ శక్తుల ఇదివరకే కృషి చేశానని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటా నన్నారు. హుజూర్నగర్ నుండి మట్టపల్లి వరకు 80 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని, గతంలో 50కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మిం చామని చెప్పారు. కృష్ణ ,గోదావరి జిల్లాలో ఒక చుక్క నీటిని కూడా వదులు కోమని, కృష్ణ,గోదావరి జలాల హక్కులు కాపాడుకునేందుకు ఏ పోరాటైనకైనా సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హుజూర్నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యమన్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 150 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల, 50 కోట్ల రూపాయలతో కోదాడ సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషమని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరు మాట్లా డుతూ




రానున్న రోజుల్లో ఐటీ ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుం టుందని, సాఫ్ట్ వెర్, ఐటి సెక్టార్ ల నుండి వచ్చి వ్యవసాయ రంగంలో పనిచేసే రోజులు వస్తాయని అన్నారు. తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రం గా మారిందని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వ్యవ సాయ కళాశాలలు లేని ఉమ్మడి జిల్లాలలో వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతులు దేశంలోనే ముందున్నారని, అలాగే ఇతర పంటల విషయంలో సైతం రాష్ట్ర రైతులు ముందు నిలుస్తున్నారని, ప్రత్యేకించి ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పామాయిల్ పంటలో దేశంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం 10 లక్షల ఎకరా లలో పామాయిల్ తోటలు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగుచేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ అల్తాఫ్ జానయ్య, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ వందన సమర్పణ చేయగా, పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూర్ జయవేర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా గంధం ఊరేగింపు

(మొదటిపేజీ తరువాయి)



**దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ఉత్తమ్..**

దర్గాలో ప్రత్యేక పూజలు చేసి గంధం మహోత్సవం లో పాలుగోన్నా భారీ నీట పారుదల, పౌర సరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ నరసింహ పాలుగోన్నారు.

**లక్షకు పైగా హాజరైన భక్తులు..**

ఉర్సు ఉత్సవల్లో రెండో రోజు ఉర్సీ షరీఫ్ లో భాగంగా గంధం ఊరేగింపు కావ దం తెలుగు రాష్ట్రల నుంచి భక్తులు గురువారం రాత్రి దర్గాకు చేరుకున్నారు శుక్రవారం ఉదయం నుంచి వివిధ ప్రాంతాల నుంచి వచ్చినా భక్తులతో దర్గా ప్రాంతం లోని విధులన్నీ జనసంద్రంతో నిండిపోయాయి గతంలోమొక్కుకున్న మొక్కులు చెల్లించుకునేదుకు భక్తులు మేకపోతులు పొట్టేళ్లతో కందూరు చేసి మొక్కులు సమర్పించుకున్నారు దర్గా పక్కనేనున్న నాగులాపూట్టకు పాలు గుడ్లు పూలు వేసి కొబ్బరికాయలు కొట్టి మహిళలు మొక్కులు తీర్చుకున్నారు.పాలకీడు మండల వైద్య అధికారి ఆధ్వర్యంలో ఉర్సు కు వచ్చిన భక్తులకు ఏమైనా ప్రమాదం జరిగిన వెంటనే వైద్య సేవలు అందిస్తున్నారు. ఎలాంటి అవాంచ నీయ సంఘటనలు జరగకుండా అదనపు ఎస్పీ, రవీందర్ రెడ్డి సిఐలు, ఎస?, లు 500 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్త నిర్వహించరు దర్గా ప్రాంతం లో మైకుల ద్వారా సమాచారాన్ని ప్రజలకందిస్తూ వారిని అప్రమత్తం చేశారు. ఉర్సు ఉత్స?వాల్లో తహసీల్దార్ కమలాకర్, ఎస్సై ఆర్ కోటేష్, ఎంపీడీఓ లక్ష్మి, మాజీ ఎంపీపీ గోపాల్, మాజీ జడ్పీటీసీ బుజ్జి మోతిలాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి లో సర్పంచ్ ల పాత్ర కీలకం

(మొదటిపేజీ తరువాయి)

ఉండాలన్నారు.కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, మోరల్ స్కిల్స్, తదితర అంశాల పైన కూడా సర్పంచ్ లకు అవగాహన ఉండాలన్నారు. అనంత ˊరము శిక్షణ పూర్తి చేసుకున్న సర్పంచ్ లకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం లో సంస్థ డైరెక్టర్ విహారి ,జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, డిఎల్పిఓ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్ గౌడ్ ,ఆయా మండలాల ఎంపీడీవోలు,డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీ ఓ మసీద్,యం పిఓలు, నూతన సర్పంచ్ లు పాల్గొన్నారు.

## వసంత పంచమి, నేతాజీ జయంతి వేడుకలు

**తుర్కపల్లి , మేజర్ న్యూస్:**



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి ,నేతాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహానికి పూలమాలవేసి ఉపాధ్యాయులు ,విద్యార్థులు పూజించారు .నేతాజీ 129వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు బాలమని మాట్లాడుతూ 1897 లో జన్మించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుండి తరిమి వెయ్యవచ్చని నమ్మి అది ఆచరణలో పెట్టినాడని అన్నారు. నాకు రక్తాన్ని ఇవ్వండి మీకు స్వతంత్రాన్ని ఇస్తాను అని భారత ప్రజల్లో స్వతంత్ర సమర కాంక్షను రగిలించారని అన్నారు. చంద్రబోస్ రెండుసార్లు భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన గాంధీతో సిద్ధాంతపరమైన అభిప్రాయ భేదాలు వలన ఆ పదవికి రాజీనామా చేశాడని అన్నారు. గాంధీ యొక్క హహింస వాదం మాత్రమే స్వతంత్ర సాధనకు సరిపోదని పోరుబాట కూడా ముఖ్యమని బోస్ భావనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోళ్ల శ్రీనివాసరెడ్డి ,భాశెట్టి విష్ణు హసీనా బేగం, మోతే వేణుగోపాల్, మందడి వీర జంగారెడ్డి, మహమ్మద్ అమీర్, ఏనుగు విజయ, పోరెడ్డి కవిత, మహమ్మద్ గౌస్, షబానా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## సాగర్ సందర్శించిన సెక్షన్ ఆఫీసర్ల బృందం

**నాగార్జునసాగర్, మేజర్ న్యూస్:**



అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను శుక్రవారం కేంద్ర అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల బృందం సందర్శించారు. ఢిల్లీకి చెందిన ఇనిస్ట్యూట్ ఆఫ్ సెక్రటేరియట్ ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లుగా(గ్రూప్ 2) నియమితులై శిక్షణ పొందుతున్న వారు తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో వారం రోజులుగా శిక్షణ పొందుతున్నారు. వీరు భారత్ దర్శన్ లో భాగంగా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్రెటేరియట్ ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ భగవాన్ ఆధ్వర్యంలో 70 మంది సెక్షన్ ఆఫీసర్లు నాగార్జునసాగర్ ను సందర్శించారు. సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను, బుద్ధవనాన్ని సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ ప్రాజెక్టు, నాగార్జున కొండ చారిత్రక వివరాలు, బుద్ధవనం విశేషాలను వివరించారు.బుద్ధ వనములోని సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించిన అనంతరం బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రులు బౌద్ధం గురించి ఆచార్య నాగార్జున గురించి తెలియచేశారు. వీరితోపాటు సాగర్ సిఐ శ్రీను నాయక్, ప్రోటోకాల్ ఆర? దండ శ్రీనివాస్ రెడ్డి, సెక్షన్ ఆఫీసర్ల కోఆర్డినేటర్ శ్రీకాంత్ ఉన్నారు.

## ఘనంగా ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం లో శుక్రవారం స్వామి అమ్మవార్లకు నిత్య కైంకర్యాలు, అమ్మవారికి ఊశీజల్ సేవ పర్వాలను అర్చకులు శాస్త్రోక్తంగా చేపట్టారు.సాయంత్రం ఆలయంలో ఆండాళ్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ఉంజల్ సేవ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు.వివిధ రకాల పూలతో, తులసి దళాలతో,పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు ఊంజల్ సేవలో, కొలువై ఉన్న ఆండాళ్ అమ్మవారికి హారతినిస్తూ కీర్తన చేశారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య మంగళవాయిద్యాల సన్నాయి మేళంనడుమ అమ్మవారికి ఉంజల్ సేవ మహోత్సవం కోలాహలంగా నిర్వహించారు.మొదటగా శ్రీ మన్యు సూక్త పారాయణం జరిపారు. ప్రత్యేకంగా బంగారంతో తయారుచేసిన 108 పుష్పాలను శ్రీవారి సన్నిధిలో ఉంచి వాటితో అర్చన జరిపారు. తిరువీధి సేవ అనంతరం అమ్మవారిని ఆలయంలోని అద్దాల మండపంలోని ఉయ్యాలలో శయనిపు చేయించారు. గంట పాటు వివిధ రకాల పాటలతో అమ్మవారిని కొనియాడుతూ, లాలి పాటల కోలాహలం కొనసాగింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీ స్వామి అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

# ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన మంత్రి ఉత్తమ్



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం 2026 క్యాలెండర్ ను శుక్రవారం రాష్ట్ర నీటి పారుదల ఫౌరసరరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందించడంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పంతిని శ్రీధర్ నాయుడు ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గుయ్యని ప్రసాద్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు , శ్రీనివాసరావు, కోశాధికారి మణికుమార్, ఉపాధ్యక్షులు దశరద, జాయింట్ సెక్రటరీ వైవి. నారాయణ రెడ్డి, సంఘ సభ్యులు లక్ష్మయ్య, ఖాసీంబాబు, అనిల్, మౌనిష్, జానకిరాములు, సాయిసాకేత్ పాల్గొన్నారు.

# నారా లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా యాదాద్రిలో ప్రత్యేక పూజలు



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** శుక్రవారం రోజు ఆంధ్రప్రదేశ్ విద్యా ఐటీ శాఖ మాత్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్కని నరసింహులు. తదనంతరం కొండ కింద ఉన్నటువంటి సన్నిధి హోటల్లో విలేకరుల సమావేశంలో మాట్లాడడం జరిగింది. తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణానికి లోకేష్ బాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కుందారపు కృష్ణ చారి ఆలేరు ఇన్చార్జి రేగు బాల నరసయ్య రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్ గారు ఉపాధ్యక్షులు డీజే మూర్తి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవులు నాయకులు నర్సింగరావు సాయి నాగార్జున మచ్చ నరసింహ గౌడ్ గుండా భాస్కర్ వనమాల సత్యనారాయణ ముక్కెర్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడలు యువత ఆరోగ్యానికి మేలు



మునుగోడు,మేజర్ న్యూస్: గ్రామీణ క్రీడలు యువత ఆరోగ్యానికి మేలు చేయడమే కాకుండా క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయని పలివెల సర్పంచ్ గజ్జల ధనలక్ష్మి బాలరాజు అన్నారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్, కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతలో ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయిలో గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాసులు ఉపాధ్యాయులు వార్డు సభ్యులు, యువకులు, పాల్గొన్నారు.

# నూతన కమిషనర్‌గా వై. అశోక్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్:** నందికొండ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా వై. అశోక్ రెడ్డి శుక్రవారం అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన చింతా వేణు జిహెచ?ంసీకి బదిలీ కావడంతో, ఆయన స్థానంలో వై. అశోక్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.పదవీ స్వీకరణ అనంతరం కమిషనర్ అశోక్ రెడ్డి మున్సిపాలిటీలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో స్థానిక ప్రభుత్వ కళాశాలలో ఉన్న పోలింగ్ బూత్?లను పరిశీలించారు. ఎన్నికలు స్వచ్ఛంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, పారదర్శక పాలన లక్ష్యంగా పని చేస్తానని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకం

మోత్కూర్, మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదాల నివారణలో వాహనాల డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని సీఏ సీ వెంకటేశ్వర్లు అన్నారు. అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ 2026లో భాగంగా డే--8 సందర్భంగా పరిశ్రమలు అండ్ రవాణా రంగ రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమంను స్థానిక సేక్రెడ్ హార్ట్ హైస్కూలో నిర్వహించారు.రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, వేగ నియంత్రణ, సీట్?బెల్ట్ వినియోగం, వాహనాల ఫిట్?నెస్ తోపాటు పాఠశాల విద్యార్థుల రవాణాలో తీసుకోవాల్సిన ప్రత్యేక జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. బాధ్యతాయుతంగా వ్యవహరించి రోడ్లను మరింత సురక్షితంగా మార్చేందుకు ఈ క్యాంపెయిన్ కు సహకరించాలని పిలుపునిచ్చారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**కట్టంగూర్, మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ జిల్లా జిఈటి సభ్యులు ఎర్ర శంభు లింగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఈదులూరు గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ డయాబెటిస్ అంటే ఏంటిది బిపి,షుగర్ ఎక్కువైతే ఏమీ ఇబ్బంది తక్కువయితే ఏమి ఇబ్బంది అనేది దాని గురించి వాళ్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ముగ్గురు వైద్యులు 100 మంది రోగులకు బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. క్లబ్ సభ్యులు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చిక్కు శేఖర్, ఉపాధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు, ఈదులూరు ఉప సర్పంచ్ చింత నాగార్జున, క్లబ్ సభ్యులు తవిడబోయిన నరసింహ,బొడ్డుపల్లి వెంకన్న ,జిల్లా ఉపేందర్,నకిరేకంటి శంకర్, స్థానికులు నకిరేకంటి నరసింహ, చింత రాందాసు, వార్డు సభ్యులు, ఆర్ఎంపి వైద్యులు సాంబయ్య, భవాని ప్రసాద్. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం



**పాలకీడు, మేజర్ న్యూస్:** పాలకవీడు మండలం జాన్ పహాడ్ దర్గా కల్మెట్ తండా గ్రామంలో జాన్పాడు దర్గా ఉర్సు సందర్భంగా ఆ గ్రామంలో ఆడోత్ నగారా ఫ్యామిలీ మెంబర్స్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మతాలకు అతీతంగా నిర్వ హించేటువంటి జాన్పహాడ్ దర్గా ఉర్దూ ఉత్సవాలను రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భారీ భక్తులు దూరం నుంచి వస్తుంటారు వస్తుంటారు కాబట్టి వాళ్లకు అన్నదానం చేయా లనే ఆలోచనతోటి ఈ యొక్క మహా అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అని వారు అన్నారు ఈ కార్యక్ర మంలో నరేష్ పోస్టుమాస్టర్, శంకర్ బ్యాంకు, సురేష్, సిపాయి, శివ, సైదా, ఎన్ సిపాయి, పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడోత్సవాలు ప్రారంభం



ఆత్మకూర్ (ఎం), మేజర్ న్యూస్: ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవంలో భాగంగా ఆత్మకూర్ మండల కేంద్రంలోని ఆలేరు నియోజకవర్గ స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను కే లక్ష్మణ్ రాజ్యసభ సభ్యుడు పాల్గొని క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవనశైలి లో క్రీడలు ఒక భాగం అని క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని మానసిక ధైర్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ కాసం వెంకటేశ్వర్లు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోకు క్రీడల రాష్ట్ర కన్వీనర్ గొంగడి మనోహర్ రెడ్డి స్థానిక సర్పంచ్ బి సు ధనలక్ష్మి చం దర్ గౌడ్ గజరాజు కాశీనాథ్ బండారు సత్యనారాయణ ప్రతికంఠం పూర్ణ చందర్ రాజ్ బిక్షపతి మాజీ సర్పంచ్ నాగేష్ ఉప సర్పంచ్ నరేష్ పాల్గొన్నారు

# కిడ్నీ వ్యాధితో పోరాడుతున్న మహిళకు విబిఎన్ ఫౌండేషన్ చేయూత



**నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్:** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ నాలుగవ వార్డుకు చెందిన పి. రమేష్ సతీమణి పి. రాజేశ్వరి ఇటీవల కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న విబిన్ ఫౌండేషన్ అండ్ సర్వీసెస్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ దాసరి నినన్ శుక్రవారం నాడు ఆమెకు ఆర్థిక సహాయం అందించారు.అవసర సమయంలో చేయూత అందించడం సమాజ బాధ్యత అని ఈ సందర్భంగా దాసరి నినన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చుక్క నిర్మల , వల్లెపు నాగార్జున మర్రి నరేందర్ పాల్గొని బాధిత కుటుంబానికి తమ మద్దతు తెలిపారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలవాలని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం...!

మర్రిగూడ, మేజర్ న్యూస్: శివన్నగూడ గ్రామానికి చెందిన ఐతరాజు మారయ్య నివాసంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగింది. ఫ్రిడ్జ్‌లో షార్ట్ సర్క్యూట్ ఏర్పడటంతో మంటలు ఒక్కసారిగా వ్యాపించి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేనందున ప్రాణనష్టం తప్పింది. ఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న బట్టలు, గృహోపకరణాలు సా మాగ్రి కాలిపోయి ఆస్తి నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. అనాథ అయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

## క్లాసిఫైడ్

### టిఆర్ పేపర్లు పోయినవి

తేదీ 12-01-2026 నాడు నేను అనగా వేమూరి నారాయణ తండ్రి సుబ్బయ్య అను నా పేరున ఉన్న ట్రాక్టర్ టీఎస్ 29 జీటీఆర్ 8565 నెంబరు గల టిఆర్ పేపర్లు బండి కవర్లో పెట్టుకొని నేరేడుచర్ల నుండి మిర్యాలగూడ రోడ్లోఎమ్మార్వో ఆఫీస్ దగ్గర వెళ్తుండగా ఎక్కడో జారీ పడిపోనవి దొరికిన వారు 919441009203 ఈ నెంబర్కు లేదా నేరేడుచర్ల పోలీస్ స్టేషన్లో అందించగలరని మనవి.

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు...





**బ్యాక్‌బోన్ శస్త్రచికిత్సతో మంచానికే పరిమితమైన యాదమ్మ..!**
**భర్త మల్లయ్యకూ అనారోగ్యం.. సంక్షోభంలో కుటుంబం..!**

**చండూర్, మేజర్ న్యూస్:** చండూర్ మండలం కస్తాల గ్రామానికి చెందిన ఆకారపుయాదమ్మ బ్యాక్‌బోన్ శస్త్రచికిత్స చేయించుకోవడంతో గత కొన్ని నెలలుగా పూర్తిగా మంచానికే పరిమితమైంది. నడవలేని స్థితిలో, రోజువారీ అవసరాలకూ ఇతరులపై ఆధారపడే పరిస్థితి ఆమెను తీవ్ర వేదనకు గురి చేస్తోంది. యాదమ్మ భర్త మల్లయ్య కూడా కాలుకు గాయం కావడం, షుగర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. దంపతులిద్దరూ అనారోగ్యంతో ఇబ్బంది పడుతుండటంతో, కుటుంబాన్ని ఆదుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఈ దుస్థితిని చూసిన యాదమ్మ అక్క, అల్లుడు సందీప్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. “ఇద్దరూ అనారోగ్యంతో బాధపడుతున్నా, వారికి సరైన ఆదాయం లేకపోవడం వల్ల చికిత్స ఖర్చులు ఐదు ఆరు లక్షలు అయిపోయాయి కానీ ఇంకా యాదమ్మ ఆరోగ్యం కుదుటపడాలంటే ఇంకా ఐదు ఆరు లక్షలు అవసరమని వైద్యులు యాదమ్మ కుటుంబ సభ్యులకు తెలిపారు భరించలేని పరిస్థితి నెలకొంది. ఈ కుటుంబాన్ని ఆదుకునే నాథుడు లేడు” అని వాపోయారు.ఇక యాదమ్మకు ఒక కుమార్తె ఉంది. ఆమె ప్రస్తుతం ఏడవ తరగతి చదువుతోంది. తల్లి ఈ స్థితిలో ఉండటాన్ని చూసి చిన్నారి తరచూ కన్నీళ్లు పెట్టుకుంటూ మానసికంగా కుంగిపోతోంది. చదువుపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉంది.ఈ కష్టకాలంలో దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు ముందుకొచ్చి యాదమ్మ--మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని కుటుంబ సభ్యులు చేతులెత్తి వేడుకుంటున్నారు.మీ చిన్న సహాయం కూడా ఈ కుటుంబానికి కొత్త జీవితం ఇవ్వగలదని వారు ఆశిస్తున్నారు. దాతలు ఈ నెంబర్కు9010846765 ఫోన్ పే చేయగలరని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించడం అభినందనీయం

## -ఎమ్మెల్యే మందుల సామేల్



**మోత్కూర్, మేజర్ న్యూస్:** తేజ నర్సింగ్ హోమ్, శ్యామల హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, నల్ల సురేష్ రెడ్డి 40 ఏళ్లుగా వైద్య వృత్తిలో ఉండి పేద, గ్రామీణ ప్రజలకు అండగా నిలుస్తు మెరుగైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.శుక్రవారం మోత్కూరులో శ్యామల హాస్పిటల్ నూతన బ్రాంచ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఆస్పత్రి ద్వారా పేద ప్రజలకు డాక్టర్ ను సంప్రదించడానికి ఫీజు కేవలం 5 రూపాయల ఉండడం గొప్పనైన విషయం అన్నారు. ఎంత పెద్ద సమస్య నైనా కార్పొరేట్ స్థాయిలో ఉన్నప్పటికీ తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తామని పేర్కొనడం పేద ప్రజలకు వరం లాంటిదన్నారు. శ్యామల హాస్పిటల్ బ్రాంచిలకు ఏలాంటి సమస్యలు ఉన్న తాను అన్ని విధాలుగా సంపూర్ణ సహకారాలు అందిస్తానని తెలిపారు. మరింత మెరుగైన సేవలు అందించి ఉత్తమ పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం శ్యామల హాస్పిటల్ గ్రూప్స్ ఆఫ్ ఎడ్యుకేషన్ హెల్త్ చైర్మన్ నల్ల సురేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణాలో ప్రజలకు అతి తక్కువ ఖర్చు తో వైద్య సేవలు అందించే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఏలూరి కృష్ణ, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిశెట్టి ఆవిలిమల్లు, పట్టణ అధ్య క్షులు గుండగోని రామచంద్రు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ సమీర్, వివిధ పార్టీల నాయకులుగౌరు శ్రీనివాస్‌గుప్తా, పోచం సోమయ్య, బొల్లు యాదగిరి,పోలినేని స్వామి రాయుడు, బయ్యని రాజు,నగేష్,మధు పాల్గొన్నారు.

# కేఆర్ఆర్ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ మీటింగ్



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడలోని కె.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళా శాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో అధ్యాపకుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్మీడియట్ బోర్డు జాయింట్ కార్యదర్శి భీమ్ సింగ్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలోని విద్యను, వసతులను ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక వనరులను సద్వినియోగపరుచుకోవాలని ఆయన అన్నారు. పిల్లల భవిష్యత్తుపై వారి విద్య విధానంపై తల్లిదండ్రులు అధ్యాపకుల మధ్య అవగాహన ఎప్పుడూ ఉండాలని , పురోగతి సాధించాలని అన్నారు. విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి సెల్ ఫోనుకు దూరంగా ఉండాలని, మంచి విషయాలకు మాత్రమే దానిని ఉపయోగించాలని, ఇంటర్ బోర్డు, ప్రభుత్వం కలసి ప్రతి కళాశాలకు అన్ని వసతులను సమకూర్చాయని అన్నారు. ముఖ్యంగా పాఠ్యపుస్తకాలు, ప్రాక్టికల్ మెటీరియల్, సీసీ కెమెరాలు, పాఠాల బోధనకు టీవీ ప్యానెల్స్, గేమ్స్ మెటీరియల్స్, భవనాల మరమ్మతులకు, ఎలక్ట్రికల్ పనులకు, నీటి వసతులకు కలిపి 20 లక్షలకు పైగా నిధులు ఇచ్చామని ఆయన అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసే దిశగా ఆలోచిస్తున్నామని ఆయన అన్నారు. అధ్యాపకులు తరగతి గదిలో విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని అన్నారు.కళాశాల, విద్యార్థి ఇల్లు రెండు ఒకే దిశలో పనిచేసినప్పుడే విద్యార్థి మంచి ఫలితాలు సాధిస్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఉద్యోగాలు పొందినటు వంటి కె. ఆర్.ఆర్. కళాశాల పూర్వ విద్యార్థులను ఆహ్వానించి భీమ్ సింగ్ చేతుల మీదుగా సన్మానించారు. ప్రిన్సిపాల్ పిచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలుగు లెక్చరర్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు, అధ్యాపకులు యం.జానయ్య, బి.శైలజ, ఏ.ఎన్.ఎం. కె.గాయత్రీ, వార్డెన్లు మమత, పద్మ, బాలకృష్ణలతో పాటుగా కళాశాల సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి



ఆత్మకూర్ (ఎం), మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నేతాజీ శివాజీ యువజన మండలి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేష్ ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ సభ్యులు శ్రీకాంత్ రాజు మహేష్ వినయ్ హరీష్ నవీన్ శేఖర్ నవీన్ సాయి మత్స్యగిరి పవన్ నిఖిల్ ప్రసాద్ మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**రామన్నపేట,మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో సుభాష్ చంద్రబోస్ జయంతి పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో గల సుభాష్ సెంటర్లో విగ్రహానికి పులమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనను అహింసతో కాదు, సాయుధ పోరాటంతో ఎదుర్కోవాలి అని నమ్మిన విప్లవ నాయకుడు, ధైర్యానికి, త్యాగానికి, దేశభక్తికి నిదర్శనం బోస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరికే సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్, సాల్వేరు అశోక్, బొడ్డు సాలయ్యా, బొడ్డు శంకరయ్య, కోట సుధాకర్, ఆముద లక్ష్మణ్, మన్సూర్ అలీ, నాసర్, గొలు సుల ప్రసాద్, పల్లపు రవి, కేశవదాసు ఉదయ్, మేడి శంకరయ్య, ఇనయతుల్ల బేగ్, మహమ్మద్ రిజ్వాన్ వార్డ్ సభ్యులు మోటె మహేష్, కొమ్ము రామస్వామి, గొరిగె శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు.



**కోదాడ, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను శుక్రవారం కోదాడ పట్టణంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నాయకులు భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. లోకేష్ బాబు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ కమిటీ సభ్యులు ముత్తినేని సైదేశ్వర్ రావు,ఓరుగంటి ప్రభాకర్,మాజీ పట్టణ పార్టీ అద్యక్షుడు గుళ్ళు పల్లి సురేష్ , శ్రీనివాసరావు,రైతు సంఘం నాయకులు కొల్లు వెంకటేశ్వరరావు, కొల్లు సత్యనారాయణ,పిట్టల శోభన్ బాబు,చాపల శ్రీనివాసరావు, రేవంత్ రెడ్డి, ముంద్రా రవికుమార్,బాలకృష్ణ, ఏటుకూరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు నియోజకవర్గం ఘట్టుప్పల్ మండల వెల్మకన్నే గ్రామంలో శుక్రవారం అంగన్‌వాడీ1,2, కేంద్రంలో ఘనంగా వసంత పంచమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రావుల స్వప్న రమేష్ చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భిణీలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం సర్పంచ్ రావుల స్వప్న రమేష్ మాట్లాడుతూ అక్షర రూపం భవిష్యత్తుకు పునాది అన్నారు. చిన్నారి లోకానికి అక్షర జ్ఞానాన్ని అందించడం సంతోషంగా ఉందన్నారు. తల్లీ బిడ్డ క్షేమంగా ఉండాలంటే ప్రభుత్వ సూచనల ప్రకారం పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని సూచిస్తూ పండ్లు, పూలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సీడిపిఓ లావణ్య కుమారి, ఏసీడిపిఓ దేప వెంకటమ్మ, ఉప సర్పంచ్ గంగనబోయిన మహేష్ వార్డ్ మెంబర్ కంపె మమత సూపర్ వైజర్ శివేష, స్కూల్ హెడ్ మాస్ట?ర్? మహేష్,వీవో రిజ్వానా, అంగన్ వాడి టీచర్లు వనజ సంతోష ,ఆయాలు లలిత కవిత ఆశ వర్కర్లు సునీత, సరస్వతి,గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## గుట్టలో ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో 'అరైవ్ అండ్ అలైవ్' అవగాహన సదస్సు

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** రోడ్డు నిబంధనల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అది నిండు ప్రాణాలనే బలి తీసుకుంటుందని ట్రాఫిక్ డీఎస్పీ ప్రభాకర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దకుందుకూరులోని ప్రీమియర్ ఎక్స్?ప్లోజివ్ కంపెనీలో 'అరైవ్ అండ్ అలైవ్' అనే ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరంగల్ జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలకు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడమే ప్రధాన కారణాలని గణాంకాలతో వివరించారు. క్షణ కాలపు అజాగ్రత్త ఒక కుటుంబంలో తీరని శోకాన్ని నింపుతుందని, వాహనదారులు సంయ మనంతో ప్రయాణించాలని కోరారు.అనంతరం ట్రాఫిక్ సీఐ కృష్ణ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు అనేవి కేవలం పోలీసులు వేసే జరిమానాల కోసం కాదని, అవి ప్రతి పౌరుడి భద్రత కోసమని గుర్తుచేశారు. కంపెనీ కార్మికులకు రోడ్డు భద్రతా నియమాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.



ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దేవేందర్, ఆర్.ఎస్సై రాజు, పోలీస్ సిబ్బంది, హనుమంతు, నరేష్, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. పోలీసులు చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం స్థానికుల్లో మంచి స్పందన లభించింది.

## రాజేష్ కుటుంబానికి న్యాయం జరగాలి

**మునగాల, మేజర్ న్యూస్:** మునగాల మండల కేంద్రం లో ని గ్రంధాలయంలో శుక్రవారం అఖిలపక్షం సమావేశం నిర్వహించారు, మాదిగఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్లనాగరాజు అధ్యక్షత వహించిన ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వేల్పుల సురన్న మున్నూరు కాపు బొర్ర భిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్, జాతీయఅధికార ప్రతినిధి,లు మాట్లాడుతూ, కోదాడ కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనలో నిజానికి కర్ల రాజేష్ ను అక్రమంగా ఏ పిర్యాదు లేకుండా చట్టవిరుద్ధంగా చిలుకూరు పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం డీఎస్పీ, ఎస్పీలకు తెలుసు అని అన్నారు.ప్రతి రోజూ పోలీసు స్టేషన్ లాకప్ లకు సంబంధించిన సమాచారం ( డైలీ సిట్యువేషన్ రిపోర్ట్) ఎస్పీ, డీఎస్పీలకు ఉన్నప్పటికీ ఉద్దేశ పూర్వకంగానే నిర్లక్ష్యం చేసి రాజేష్ మరణానికీ వారు కూడా కారకులయ్యారు అని అన్నారు. అంతేకాదు ఈ కేసును పక్కదారి పట్టించేందుకు మొదటి నుండి అన్ని విధాలుగా ప్రయత్నాలు చేశారని అన్నారు.పోలీసులే గాంధీ హాస్పిటల్ లో డాక్టర్లను , ముషీరాబాద్ మెజిస్ట్రేట్ ను మేనేజ్ చేసి పోస్టుమార్టం చేయించుకున్నారు .అందుకే ఆ రోజు డ్యూటీలో లేని డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి ని పిలిపించి పోస్టుమార్టం చేయించారు. అందువలన ఈ కేసును కప్పిపుచ్చడానికి తీవ్ర ప్రయత్నాలు చేశారు. పోలీసు శాఖకు నిజాయితీ ఉంటే ఈ ఘటన మీద ప్రధానంగా డీఎస్పీ ఎస్పీ పాత్రల మీద డిఐజి లేదా ఐజి లేదా అంతకన్నా ఉన్నత స్థాయి అధికారితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కుటుంబాన్ని పరామర్శించకపోవడం బాధాకరమన్నారు ఫిబ్రవరి 5వ తేదీన జరగబోయే కలెక్టరేట్ మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకులు సుంకరి అజయ్ కుమార్, ఎంఎస్పి జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు,బిఆర?స్ పార్టీ మండల అధ్యక్షులు తోగరు రమేష్, సిపిఐ మండల నాయకులు సిహెచ్ సీతారాం,బిఆర?స్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఎల్పి రామయ్య, ఎంఎస్పి మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను,బిజెపి పార్టీమండలఉపాధ్యక్షులు గోవింద చారి,బిఆర?స్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఉడుం కృష్ణ, బిఆర్ఎస్‌నాయకులు గడ్డం లింగయ్య,ఎల్పి నాగబాబు,కోదాడ బీసీ సంఘంనాయకులు గడ్డం లక్ష్మీ నారాయణ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి లింగరాజు, రేపాల గ్రామ శాఖ అధ్యక్షులు మేరిగ వెంకటేశ్వర్లు, సాయి, రామరాజు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**చిట్యాల, మేజర్ న్యూస్:** భారత స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి అధ్యక్షులు ఐలపురం నరేష్ పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. భారత స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహనీయుడు నేతాజీ చంద్రబోస్ అని సాయిధ పోరాటం ద్వారానే ఆంగ్లేయలతో జరిగే పోరాటంలో విజయం సాధించవచ్చు అని నమ్మిన గొప్ప సిద్ధాంతపర వ్యక్తి అని ఆయన ఆశయ సాధనకోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధ్యక్షులు గుండ్లపల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శి మద్ది మధు, ఉపాధ్యక్షులు ఎస్కే ఇబ్రహీం, కార్యదర్శి చింతపల్లి ప్రవీణ్, కార్యవర్గ సభ్యులు సిలివేరు పరమేష్, నిమ్మనగోటి శ్రీనివాస్,గూడ అఖిల్, సిలివేరు రిశ్వంత్,కమ్మంపాటి సతీష్, ఏరుకొండ వెంకటేష్,దేశెట్టి శ్రీకాంత్, యదాసు రాము,నరముల సాయి, పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**టీబీనగర్,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాల్లో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేసి ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలే పిల్లలకు అక్షరాలు నేర్పే మొదటి బడి అని అన్నారు.ప్రభుత్వం అందజేసే పౌష్టికాహారం పిల్లల ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పిట్టల శ్యామల శ్రీనివాస్,అంగన్వాడి టీచర్ పాముకుంట్ల విజయ,చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్-టీచర్స్ సమావేశం



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం పేరెంట్--టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల విద్యా ప్రగతి, కళాశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలపై తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రత్యేక అధికారి ఎల్. బీమ్ సింగ్ హాజరయ్యారు. ఆయన పరీక్షల ప్రాముఖ్యత, విద్యార్థులు సమర్థవంతంగా పరీక్షలకు సిద్ధమవాల్సిన విధానాలపై తల్లిదండ్రులు మరియు అధ్యాపకులకు విలువైన సూచనలు అందించారు. విద్యార్థుల భవిష్యత్తుకు పరీక్షలు ఎంత ముఖ్యమో ఆయన వివరించారు.ప్రతి విద్యార్థి విద్యా ప్రదర్శనను తల్లిదండ్రులకు వివరించి, రాబోయే పరీక్షలకు వారి పిల్లలు మరింత మెరుగుగా సిద్ధం కావడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి , సీనియర్ అధ్యాపకరాలు తులసి, స్టూడెంట్స్ కౌన్సిలర్ సంతోష్ కుమార్, ఎన?స?స్ ప్రోగ్రాం ఆఫీసర్స్ జ్యోతి , సాయి వర్ధన్, అధ్యాపకులు రాజేశ్వరమ్మ, శివ శంకర్ గౌడ్,వెంకటరెడ్డి, వెంకటేశం, రేణుకా దేవి,స్వాతి, చందన, శ్రీదేవి, జె వీ రావు గారు మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



**కోదాడ, మేజర్ న్యూస్:**కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా శుక్రవారం వసంత పంచమి వేడుకలను సరస్వతి దేవాలయాలలో, పాఠశాలలో, కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ పట్టణంలోని లోటస్ ఐఐటీ -నీట్ ఫౌండేషన్ పాఠశాలలో సరస్వతీ అమ్మవారి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వసంత పంచమి యొక్క విశిష్టతను సరస్వతి దేవి యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.ఇ కార్యక్రమంలో భాగంగా సర్వవిద్యలకు ఆధారం సరస్వతి దేవి కనుక పాఠశాలలో చిన్న పెద్ద తేడా లేకుండా పుస్తకాలు, కలాలు అమ్మవారి దగ్గర పెట్టి అమ్మవారిని ఆరాధించారు. అంతేగాకుండా వసంత పంచమి విశిష్టతను, జ్ఞానానికి,విద్యకు, కలలకు ఆదిదేవత అయిన సరస్వతి దేవికి గల శారద,వాణి,భారతి వీణాపాణి, జ్ఞానేశ్వరి, శ్వేతాంబర విద్యా రూపిని వంటి అనేక పేర్లతో అమ్మవారిని పిలుస్తారని, బ్రహ్మ దేవుని శక్తి గా,సకల కళలను ప్రసాదించే తల్లిగా ఆమెను ఆరాధిస్తారని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిఫెన్స్ డ్రైవింగ్ తో ప్రమాదాలు నివారించవచ్చు..



**నూతనకల్, మేజర్ న్యూస్:** అరైవ్ – అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో వాహనదారులకు రోడ్డు భద్రత పై పోలీస్ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని,నేరమని తెలిపారు.మద్యం మత్తులో డ్రైవింగ్ చేసినట్లయితే జైలు శిక్షలు తప్పవని వాహనదారులను హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం మత్తు వల్ల మన ద్వారా ఎదుటివారికి ప్రాణాపాయస్థితి ఏర్పడుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు.నిత్యం మద్యం మత్తు తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## బహిరంగ వేలం పాట



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** ఫణిగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఈనెల 31 నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరుగు బ్రహ్మోత్సవాలలో భాగంగా టెంకాయలు అమ్ముకొను హక్కు, తైబజార్ వసూలు చేసుకొను హక్కులకు శుక్రవారం వేణుగోపాలస్వామి దేవాలయము నందు బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో మొత్తము రూ.50 వేల ఆదాయము వచ్చినట్లు ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. టెంకాయలు అమ్ముకొను హక్కునకు మిర్యాలగూడకు చెందిన తాటి రాజేష్,రూ.21,వేలకు, తైబజార్ వసూలు చేసుకొను హక్కుకు హుజూర్ నగర్ కు చెందిన దూపాటి శ్రీను రూ.29 వేలకు వేలం పాటను దక్కించు కున్నారు.ఇట్టి వేలం పాటలో గత సంవత్సరము కంటే కేవలం 2వేలు మాత్రమేపెరిగినట్లు ఈవో తెలిపారు.కార్యక్రమములో స్థానాచార్యులు ముడుంబ శ్రీనివాసా చార్యులు, జగన్నాధాచార్యులు, అర్చ కులు, యన్.రంగబట్టరాచార్యులు, భాస్కరా చార్యులు,పాటాదారులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక్య శిబిరం



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరంలో భాగంగా శుక్రవారం మాధవ రాయిని గూడెం, మర్రిగూడెం ప్రభుత్వ పాఠశాల పరిసర ప్రాంతాల్లో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేసారు.కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ అధికారులు బాలరాజు,బి.నాగార్జున, కళాశాల అధ్యాపకురాలు ప్రియాంక, క్రాంతి కుమార్,జాక్టో సైదా నాయక్, యోగి, వెంకన్న పాల్గొన్నారు.

## నర్సాపురం నూతన కాంగ్రెస్ గ్రామ శాఖ ఎన్నిక



**రాజపేట,మేజర్ న్యూస్:** రాజాపేట మండలంలోని నర్సాపురం గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ నూతన కమిటీని గ్రామ సర్పంచ్ ఎమ్మా నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ శాఖ అధ్యక్షులుగా నీల బాలయ్య, ఉపాధ్యక్షులుగా ఐరేని నరసయ్య, శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అంబేద్కర్, కార్యదర్శిగా మహేందర్, కోశాధికారిగా శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా ప్రకాష్, కార్యవర్గ సభ్యులుగా యాదగిరి, కరుణాకర్,వెంకటేశం, నరసయ్య, నరసింహులు, కనకయ్య మరియు యూత్ అధ్యక్షుడిగా రామీడి భాస్కర్ రెడ్డిల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాజిరెడ్డి నాయకులు రమీడి సుధాకర్ రెడ్డి ,ఏమ్మా శ్రీనివాస్, సిహెచ్ సుధాకర్ రెడ్డి, అమరేందర్,కరుణాకర్, నీల ప్రతీప్, బాలయ్య, రాజు, పంజాల జహంగీర్, ఇరిటపు రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజు,ఎమ్మా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## పలక పట్టి.. జీవితాన్ని మార్చుకో..!



**మర్రిగూడ ,మేజర్ న్యూస్:**పలక చేతితోపట్టుకొని జీవితాన్ని సన్మార్గంలో మార్చుకోవాలని కె.వి.ఆర్ హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ రాజుపేట తండా గ్రామ సర్పంచ్ కొడాల వెంకటరెడ్డి చిన్నారులకు సూచించారు. శుక్రవారం ఆయన మండలంలోని రాజపేటతండాలో కె.వి.ఆర్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అంగన్వాడీ చిన్నారులకు నోట్ బుక్స్ , పలకలు పెన్నులను పంపిణీ చేసి మాట్లాడారు. పేదవారు చదువుతోటే జీవితాన్ని మార్చుకోగలరని ప్రతి ఒక్కరూ ఇష్టంతో చదివి ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు..
### చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం..



**నూతనకల్, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలను వేద పండితుల నడుమ శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ విద్యార్థులకు సరస్వతీదేవి, వసంత పంచమి విశిష్టతను తెలియజేశారు.పాఠశాల విద్యార్థులందరూ పూజా కార్యక్రమంలో పాల్గొనగా వేద పండితులచే వేదాశీర్వచన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కి రామన్న గౌడ్,మొగుళ్ళ వెంకటనారాయణ గౌడ్, మొహమ్మద్ మతిన్ ,నల్లగొండ వెంకట్,మొగుళ్ళ మధుసూదన్ గౌడ్,సౌమ్య,ప్రియాంక, రాజేశ్వరి, నవ్య,హేమలత,సునీత,యాస్మిన్, ప్రియాంక,స్వప్న,పావని, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను సన్మానించి పాలకీడు మాజీ జడ్పిటిసి మోతిలాల్ నాయక్



**పాలకీడు, మేజర్ న్యూస్:**హుజూర్ నగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించేందుకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ ను నియోజకవర్గానికి చెందిన పలువురు గిరిజన మాజీ ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. గిరిజన సాంప్రదాయానికి ప్రతీక అయిన తలపాగా చుట్టి సత్కరించారు. గవర్నర్ తో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతి ఉత్తమ్, బి ఎల్ ఆర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లకు కూడా తలపాగ చుట్టి సత్కరించారు.కార్యక్రమంలో పాలకీడు మండలం బిట్ట తండా గ్రామపంచాయతీకి చెందిన మాజీ జెడ్పిటిసి మాలోత్ మోతిలాల్ నాయక్ మంజు నాయక్, మాలోతు సాయమ్మ, మాలోత్ బుజ్జి, భీముడు ఉన్నారు.

## అనంతమ్మ మృతి బాధాకరం



చింతపల్లి, మేజర్ న్యూస్ః అనంతమ్మ మృతి బాధాకరమని గోడకొండ్ల సర్పంచ్ కాశగోని .వెంకటయ్య అన్నారు.ఈరోజు గోడుకొండ్ల గ్రామంలోని వాటర్ పంప్ హౌస్ ఎదురుగా ఉన్న టీ పాయింట్ మాధవులు అమ్మగారైన బూరం. అనంతమ్మ దశదిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ జిట్టజగన్, మల్లోజు. గోపి , పోలేపల్లి. నరేష్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



**మునగాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని న్యూ ప్రజ్ఞా హైస్కూల్లో శుక్రవారం ఘనంగా వసంత పంచమి వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞానానికి, విద్యకు అది దేవత అయిన సరస్వతీ మాత ఆశీర్వాదాలను విద్యార్థిని విద్యార్థులకు, వారి కుటుంబ సభ్యులకు, గురువులకు ఇవ్వాలని కోరారు. సరస్వతి మాత బుద్ధిని ప్రకాశింపజేసి, ఏకాగ్రతను పెంపొందించి, సత్యమైన విద్యా మార్గంలో మనల్ని నడిపిస్తుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ప్రవేశం పొందిన బాలబాలికలకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సర్పంచుల శిక్షణ శిబిరం



**చిట్యాల,మేజర్ న్యూస్ః** తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించిన సర్పంచుల శిక్షణా తరగతులు శుక్రవారం ముగిసినవి. ఈ సందర్భంగా చిట్యాల మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కాట వెంకటేశం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి విషయాలలో పాటించవలసిన మెలకువలకు సంబంధించిన సూచనలు చేశారని తెలిపారు.ట్రైనింగ్ పూర్తయిన సర్పంచులకు ట్రైనింగ్ సర్టిఫికెట్లను అందజేశారు.

## బహుమతుల ప్రదానం



**అడవిదేవులపల్లి మేజర్ న్యూస్:** అడవిదేవులపల్లి సర్పంచ్ కూరాకుల చిన్న రామయ్య పలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఓటర్ దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది మరియు సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడవిదేవులపల్లి సర్పంచి కూరాకుల చినరామయ్య మరియు ముఖ్య అతిధిగా పాల్గొన్న అడివిదవులపల్లి ఎమ్మార్వో రాగ్య నాయక్ అడవిదేవులపల్లి గ్రామ పంచాయితీ సెక్రెటరీ దుర్గయ్య, కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు ఎన?స్?యూఐ అడవిదేవులపల్లి మండల అధ్యక్షులు గొడుగు హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం



**గుర్రంపోడ్ మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ లోని లిటిల్ చాంపియన్స్ స్కూల్ లో శుక్రవారం నాడు అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహచారు. కరస్పాం డెంట్ పిల్లి శ్రీనివాస్ డైరెక్టర్ రొండి వెంకన్న మాట్లాడుతూ సరస్వతీ దేవి పుట్టినరోజున వసంత పంచమి సందర్బంగా మా పాఠశాలలోచిన్నారులకు అక్షరాభ్యాసం వేద పండితులతో ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం ఇంత ఘనంగా జరుగుటకు సహకరించిన తల్లి దండ్రులకు ధన్యవాదములు తెలిపారు ఈ సందర్బంగా ప్రజలందరికీ వసంత పంచమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాం డెంట్ పిల్లి శ్రీనివాస్, డైరెక్టర్ రొండి వెంకన్న, ఇంచార్జ్ ఉపాధ్యాయులు కడారి స్వామి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బండారు ఉపేందర్, ఇరిగి సుధాకర్, బుషిపాక నరేష్, చంద్రకళ, రమాదేవి, జిని, హసీనా, జ్యోతి, అఖిల, రేణుక, నవీన్, విద్యారర్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్నిగుండాల కొరకు వృక్ష పూజ



బీబీనగర్,మేజర్ న్యూస్: మండలంలోని పడమటి సోమారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 11 నుండి 13 వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగును. ఇందులో భాగంగా శుక్రవారం ఆలయ చైర్మన్ సంధిగారి బసవయ్య, ఆలయ ఈవో నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వారి అగ్నిగూండాల కొరకు వృక్ష పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక వర్గం సభ్యులు అలెటి బలరాం,ఆల్వా గోపాల్ రెడ్డి,నడికుడి వెంకటెశ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆల్వ రామకృష్ణ రెడ్డి, దేవాలయ మాజీ చైర్మన్ ఎర్రబోతు శ్రీనివాసరావు, ఆల్వా వీరారెడ్డి, నాయకులు అల్వ యాదిరెడ్డి,కుంభం సుభాష్ గౌడ్,ఆలెటి రాంకొండల్, ఎలిమినెటికిషోర్ రెడ్డి, గండు అంజయ్య, తలబొయిన క్రిష్ణ యాదవ్, గండు రాజుయాదవ్,ఎర్పల రవిందర్ జమ్మిగారి మదు,సందిగారి రవి శేఖర్, కుంభం భాస్కర్ గౌడ, గండు లింగం యాదవ్,జమ్మిగారి శ్రీకాంత్,సందిగారి చందు పూజారులు జర్పులరాంసింగ్ జర్పులపుణ్యసింగ్,శేఖర్ పంతులు,పాల్గొన్నారు.

## ఘనంగా నేతా జీ జయంతి వేడుకలు

గరిడేపల్లి,మేజర్ న్యూస్ ః



గ?రిడేపల్లి మండలం పొనుగోడు నందు ఆజాద్ హింద్ ఫౌజ్ అధినేత నేతాజీ సుభాష్ చంద్ర బోస్జ యంతి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ పాల్గొని నేతాజీ విగ్రహనికి పూలమాలలు సమర్పించిన పిదప మాట్లాడుతూ నాకు రక్తాన్ని ఇవ్వండి.. నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తానుఅని నినదించి, బ్రిటిష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ధీరుడు.భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాట పటిమను, దేశభక్తిని రగిలించిన ఆజాద్ హింద్ ఫౌజ్ అధినేత, శ్రీ నేతాజీ సుభాష్ చంద్ర బోస్ గారి జయంతి సందర్భంగా ఆయన లాంటి వారిని స్మరించుకోవడం ఇప్పుడు ఉన్న యువత కి చాలా అవసరం అని అయన అన్నారు ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ పార్టీ మండల అధికార ప్రతినిధి రాం సైదులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సామూహిక అక్షరాభ్యాసం



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శుక్రవారం వసంత పంచమి పురస్కరించుకొని నూతన విద్యార్థులకు ఉచిత సామూహిక అక్షరాభ్యాసం మరియు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు 10వ తరగతి విద్యార్థులచే పాదపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ యువజన సంఘం సౌజన్యం తో విద్యార్థులకు ఉచితంగా ఎగ్జామ్స్ ప్యాడ్స్ ని ముఖ్య అతిథిగా పోచంపల్లి ఎస్సై భాస్కర్ రెడ్డి హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాం డెంట్ వంగూరి పాండు మాట్లాడుతూ ఉచిత అడ్మిషన్స్ మరియు స్కూల్ ఫీజులో 25 శాతం రాయితీ ఇస్తున్నట్లు ఈనెల 31 వరకు కొనసాగనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థులకు శాస్త్రోక్తంగా పురోహితులచే అక్షరాభ్యాసాన్ని చేయించి ఆశీర్వచనాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విశ్వనాథం ,డైరెక్టర్ స్వాతి, పాషా ,నవీన్ ,సంధ్యారాణి పాల్గొన్నారు.

## డాక్టర్ లక్ష్మణ్ కు ఘన స్వాగతం



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండల పరిధి బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఆశయాలతో జరుగుతున్న సంసద్ క్రీడా మహోత్సవ్ క్రికెట్ టోర్నమెంట్ సందర్శనకు బయలుదేరిన రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ కు రాష్ట్ర బీజేవైఎమ్ ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దాసమోని వెంకటేష్,బీజేపీ వార్డ్ సభ్యులు అర్సునూరి శ్రీకాంత్,షారాజీ కొండల్, నర్సింహ యాదవ్, మిరాల తేజా,దొడ్డి మహేష్,శ్రీను బర్మావత్, శ్రీను బనోతు,బిచ్చన్న, బాలు,బూత్ అధ్యక్షులు నారే విజయ్,విశ్వనాథ్ గౌడ్,వెంకటేష్ రసాల, మేకల జంగయ్య, నరేందర్ నాయక్తో పాటు మండలంలోని అనేకమంది బీజేపీ,బీజేఎమ్?వై నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ




**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నేతాజీ యువ జన సంఘం ఆధ్వర్యంలో స్థానిక నేతాజీ చౌరస్తాలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పదవ తర గతివిదార్థిని విద్యార్థులకు నేతాజీజయంతి, వసంత పంచమి సందర్భంగా 500 ఎగ్జామ్ ప్యాడ్స్ లను ముఖ్య అతిదులుగా మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సంఘం అధ్యక్షులు గునిగంటి రమేష్ గౌడ్ ,ఉపాధ్యక్షులు డబ్బికార్ సహేష్, వేముల పాండు, రామ్ నర్సింహ, ప్రధాన కార్యదర్శి శెట్టి శ్రీనివాస్ , కోశాధి కారి వంగూరి రాజు , ముక్తాల వెంకటేష్ , ఏలే హరిశంకర్, కొయ్యడ శ్రీను, గంజి రామదాసు,ఆనంద్, పాండు, వెంకటేష్, సోను, శ్రీను, శేఖర్, భాస్కర్, శంకర్, సంజు, ప్రసాద్, చింటూ,మణి, జగన్, చరణ్, శివ, సిద్ధు, అభి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ



గుర్రంపోడ్, మేజర్ న్యూస్:గుర్రంపోడ్ మండలం మోసంగి గ్రామంలో పదిర స్వరాజ్యం హరిప్రసాద్ గార్ల ఇంది రమ్మ ఇల్లుకు భూమి పూజ చేసిన గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎర్రెడ్ల వెంకట్ రెడ్డి.. సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు రావులపాటి భాస్కర్.. మాజీ ఎంపిటిసి పదిర శ్రీకాంత్.. మాజీ ఉపసర్పంచ్. ఆడెపు లింగయ్య.. పంచాయతీ కార్యదర్శి వినయ్ కుమార్. నామాల సురేష్.. మర్రి బిక్షపతి యాదవ్.. మండాది సైదులు గౌడ్.. పోలోజు నరసింహ చారి. పదిరా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో వసంత పంచమి వేడుకలు



**చింతపల్లి, మేజర్ న్యూస్ః** వసంత పంచమి సందర్భంగా వీటి నగర్ 1 అంగ న్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొని పిల్లల తో అక్షరాభ్యాసం చేయించిన సర్పంచ్ కాశగోని .వెంకటయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో వార్డ్ నెంబర్ జిట్ట .జగన్, పొలాగోని బాలరాజు,బ్రహ్మచారి, అంగ్ న్వాడి టీచర్ పారిజాత , మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వర స్వామి సన్నిధిలో అక్షరాభ్యాసాలు



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మాంటెస్సోరి స్కూల్ ఆధ్వర్యంలో మండలంలోని జైనపల్లి గ్రామంలో గల కాశీ విశ్వేశ్వర స్వామి సన్నిధిలో చిన్నారులకు వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దూడల మధు గౌడ్ పాల్గొని వసంత పంచమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు చిన్నతనం నుండి చదువుపై శ్రద్ధ చూపించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్పింక్లర్ పైపులు పంపిణీ చేసిన సర్పంచ్



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** నేరడుగొమ్ము మండలంలోని కాచరాజుపల్లి గ్రామానికి చెందిన 23 మంది రైతులకు ఎమ్మెల్యే బాలు నాయక్ ఆదేశాల మేరకు స్పింక్లర్ పైపులను కాచరాజుపల్లి సర్పంచ్ రామావత్ బాబు రామ్ నాయక్ పంపిణి చేశారు. సర్పంచ్ రైతుల తరుపున ఎమ్మెల్యే బాలు నాయక్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నేతల హనుమంతు,వార్డ్ మెంబర్ బాలు,రామాంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో దరఖాస్తుల గడువు పొడగింపు

భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతుల బీసీ జనరల్ గురుకుల విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ దరఖాస్తు జనవరి 25 వరకు పొడిగించినట్లు శుక్రవారం మలక్ పేట్ అండ్ కార్వాన్ పాఠశాల ప్రిన్సిపాల్ టి. శ్వేత తెలిపారు. ఈ సందర్భంగా గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని దేశముఖి బాట సింగారం గ్రామాలలో స్టాఫ్ తో కాంపెయిన్ ద్వారా ప్రజలకు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం.గౌతమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామీణ, పట్టణ పరిసర ప్రాంతాలలో విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక సువర్ణ అవకాశం కల్పించిందన్నారు.5వ తరగతిలో ప్రవేశంతో పాటు, 6నుండి 9వ తరగతుల్లో మిగిలి ఉన్న ఖాళీల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. కేవలం చదువు మాత్రమే కాకుండా విద్యార్థుల్లోని నైపుణ్యతను పెంపొందించేందుకు , ఇక్కడ ప్రత్యేక శిక్షణ ఇస్తారు.కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఇంగ్లీష్ మీడియం బోధన, ఉచిత వసతి, పౌష్టికాహారం అందించడం ఈ సంస్థల ప్రత్యేకత అని పేర్కొన్నారు. దరఖాస్తుకు చివరి తేదీ జనవరి 25, 2026 ,పరీక్ష తేదీ ఫిబ్రవరి 22,2026 (ఉదయం 11 నుండి 1 వరకు) ఉంటుందని ఆమె తెలిపారు. గురుకుల దరఖాస్తులు ప్రభుత్వ వెబ్ సైట్ అధికారిక పోర్టల్ లోదరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఒక ఫోన్ నంబర్ పై ఒకే దరఖాస్తుకు మాత్రమే అనుమతి ఉంటుంది. కావున వివరాలు నమోదు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు .గడువు సమీపిస్తున్న తరుణంలో వెబ్ సైట్ పై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది కాబట్టి చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు వెంటనే ఆన్లైన్ కేంద్రాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు.



## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



గరిడేపల్లి, మేజర్ న్యూస్: స్థానిక రంగాపురం పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా. "సామూహిక అక్షరభ్యాసం"కార్యక్రమం ని నిర్వహించారు. చిన్నారులు అమ్మఒడి నుంచి పాఠశాల కి చేరిన 8 మంది విద్యార్థులకు పుష్పలతో స్వాగతం పలికారు.అంతేకాకుండా సరస్వతి మాత జన్మదిన సందర్భంగా క్షయం లేని 'అక్షరం' ఆవశ్యకత ని ,చదువు ఆవశ్యకత వివరిస్తూ. ..చిన్నారులకి ఉపాధ్యాయులు చారుగుండ్ల రాజశేఖర్ అవగాహన కల్పించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేసారు ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు రామిశెట్టి లక్ష్మయ్య, అంగన్వాడీ ఉపాధ్యాయులు పోటు సుగుణ గారు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

చింతపల్లి మేజర్ న్యూస్: చింతపల్లి మండల వ్యాప్తంగా ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా ఆయా గ్రామాలలో సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోడకొండ్ల పిటి నగర్, జెడ్పిహెచ్ఎస్పీఎం శ్రీ పాఠశాలలో సరస్వతి మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశగోని.వెంకటయ్య, హెచ్ఎం. కృష్ణవేణి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని రెయిన్బో స్కూల్ ,శాంతినికేతన్ స్కూల్, బ్లూమ్స్ స్కూల్లో సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. చింతపల్లి మండల వ్యాప్తంగా ప్రైవేట్ స్కూల్లో పండగ వాతావరణం నెలకొన్నది. చింతపల్లి మండల కేంద్రంలోని మాతృ శ్రీ స్కూల్, నాగార్జున స్కూల్, కురుమేడులోని నవోదయ స్కూల్, మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని సెంటు మైకెల్ స్కూల్, బ్లూమ్స్ స్కూల్, ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్, శాంతినికేతన్ హై స్కూల్. ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ కాజ నవాజ్ ,ప్రిన్సిపాల్ వీరేశం, అధ్యాపకులు, శాంతినికేతన్ స్కూల్లో



ప్రిన్సిపాల్ బోదాసు.శ్రీనివాస్, పాఠశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు, బ్లూమ్స్ స్కూల్ .మన్సూర్ ఖాన్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు, బ్లూమ్స్ స్కూల్ శేఖర్ గౌడ్, జాంగిర్ సర్ తదితరులు ఉన్నారు. చింతపల్లి మండల వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలలో అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



రామన్నపేట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో వసంత పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవి పుట్టిన రోజును పురస్కరించుకొని భక్తి శ్రద్ధలతో పురోహితుల సమక్షంలో సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి ,గౌరీ పూజలు నిర్వహించిన అనంతరం పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె.వి. ఎన్ ఎస్ మణి, ఉపాధ్యాయులు రషీద్, మురళి, మల్లేష్, శ్రీనివాస్, అలీం, ఉమారాణి, పూనం, వినోద, లావణ్య, మహాలక్ష్మి, ఫారియా, లక్ష్మీదేవి, శ్రావణి, మాధవి, విజయలక్ష్మి, కరుణ , మమత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం



మునగాల మేజర్ న్యూస్: మండల కేంద్రము లో ఎంపీడీవో కార్యాలయంలో రేపు (ఆదివారం) నర్సింహ పురం గ్రామం లో. ప్రాథమిక పాఠశాల ఆవరణం లో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ కోదండరామ స్వామి సేవా సమితి సౌజన్యంతో గ్రామ పంచాయతీ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో మెగా కంటి ఆపరేషన్ క్యాంపు పోస్టర్ ను ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ యామిని, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్ శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడుతూ. మండల పరిధిలో ఉన్న అసలు కళ్ళు కనిపించని వృద్ధులు కనుగుడ్డు పొర ఏర్పడిన వారు అలాగే వివిధ కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ క్యాంపు లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అని అన్నారు, అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు సూర్యాపేట లయన్స్ క్లబ్ వారిచే నిర్వహించడం జరుగుతుందని ఈ స్వచ్ఛంద సేవా సంస్థలు చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు, మండలంలో ఉన్న వివిధ గ్రామాల సర్పంచులు. ప్రభుత్వాలు అందించే నిధులతోనే కాకుండా ప్రజలకు అవసరమైన వివిధ ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ మిగిలిన వారికి ఆదర్శంగా ఉండాలని. ప్రజలకు మెరుగైన పాలనతోపాటు వారి వ్యక్తిగత ఆరోగ్య భద్రతలకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ శైలజ విజయ రాఘవపురం నరసింహపురం పంచాయతీ కార్యదర్శులు. ఉపేందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్: యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ విజయవంతంగా నిర్వాహణ ఇంటర్మీడియట్ సెక్రటరీ శ్రీకృష్ణ ఆదిత్య వీరి ఆదేశాల మేరకు యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ మంజుల మేడం, అధ్యాపక బృందం, విద్యార్థులు, వీరి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ప్రభుత్వం విద్యార్థులకు విద్య కోసం అందిస్తున్న వివిధ విద్యా సంక్షేమ సౌకర్యాలపై అవగాహన కల్పించారు. ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, డిజిటల్ తరగతులు, సీసీ కెమెరాలు, ప్రయోగ పరికరాలు, క్రీడా సామాగ్రి, కెరీర్ గైడెన్స్ వంటి అంశాలను ప్రిన్సిపల్ మంజుల మేడం వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలో చదివి ప్రభుత్వం ఉద్యోగం, ఉన్నత స్థాయిలో ఉద్యోగం సాధించిన పూర్వ విద్యార్థుల అనుభవాలను ఇప్పుడు చదువుతున్న విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అలాగే పూర్వ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను అందరి సమక్షంలో సన్మానించడం జరిగింది. వీరికి కళాశాలలో ప్రభుత్వం కల్పించినటువంటి సౌకర్యాలను ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం అనసూయ, రాజు, కృష్ణయ్య, బలరాం రమేష్, రాంబాబు,మహేష్, హైమావతి, సుబ్బలక్ష్మి, నాగలక్ష్మి, పద్మ రేఖ, రజిత, యాదగిరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కోసం ప్రతి సమస్యను పరిష్కరించడమే నా లక్ష్యం



మునుగోడు,మేజర్ న్యూస్:గ్రామాభివృద్ధి కోసం ప్రతి సమస్యను పరిష్కరించడమే నా లక్ష్యం అని బీరెల్లి గూడెం సర్పంచ్ దాసరి గోవర్ధన్ అన్నారు.శుక్రవారం మండలంలోనిబీరెల్లి గూడెం గ్రామం నుంచి కొత్తగూడెం వెళ్లే ప్రధాన రహదారిలో ఇరువైపులా విపరీతంగా పెరిగిన కంప చెట్లు, రోడ్డుపై ఏర్పడిన గుంతల కారణంగా బండ్లు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో వాటిని తొలగించి పాలక వర్గం సభ్యులతో కలిసి మట్టిని పోయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బీరెల్లి గూడెం నుంచి కొత్తగూడెం వెళ్ళుటకు ఈ రోడ్డు మా గ్రామానికి ముఖ్యమైన మార్గం అన్నారు. రైతులు తమ పంటలను బండ్లపై తీసుకెళ్లాలన్నా, గ్రామస్తులు నిత్య అవసరాల కోసం ప్రయాణించాలన్నా ఇదే ప్రధాన రహదారి అన్నారు.రైతుల కోసం మట్టి పోయించిన పాలకవర్గానికి ప్రయాణికులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దోటి వెంకటేశ్వర్లు వార్డు సభ్యులు మహారాజ్, శేఖర్, రమ్య రాంబాబు, సుజాత అశోక్, గ్రామ పెద్దలు దాసరి రాములు, సత్యనారాయణ, బొల్లం జంగయ్య, వెంపల్ల రాజమల్లి, దాసరి సైదులు, బిక్షం, తిరుమలేష్, శంకర్, నరసింహ, శంకరయ్య, యాదయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.